సామాన్యుడి ఆయుధం

# తెలంగాణ ప్రభ

డిజిటల్

శుక్రవారం, మే 17, 2024

రుణమాఫీ పథకం విధివిధానాలపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులతో చర్చించారు. ఖరీఫ్ 2024 నుండి అమలు అయ్యే పంటల భీమా విధివిధానాలపై దిశా నిర్దేశం చేశారు. టెండర్లలో పేర్కొనే నిబంధనలు, ముందుకు వచ్చే కంపెనీలకు ఉన్న అర్హతలు.. మున్నగునవన్నీ ఒకటికి రెండు సార్లు పరిశీలించుకొని, రైతులు పంటనష్టపోయిన సందర్భములో ఈ భీమా పథకం వారిని ఆదుకొనే విధంగా ఉండాలని మంత్రి తెలిపారు. పథక అమలుకు ఆదర్శ రైతులు, రైతు సంఘాల ప్రతినిధులతో ఉమ్మడి జిల్లా ప్రాతిపదికన సమావేశాలు నిర్వహించి వారి అభిప్రాయాలను కూడా పరిగణలోనికి తీసుకోవాల్సిందిగా సూచించారు.

- తెలంగాణ ప్రభ, (హైదరాబాద్)



## తెలంగాణ రైతులకు
# శుభవార్త

## రేవంత్ సర్కార్ కీలక నిర్ణయాలు

- రుణమాఫీ పథకం విధివిధానాలపై అధికారులతో చర్చ
- పంటల బీమా విధివిధానాలపై దిశా నిర్దేశం
- విత్తనాలను సబ్సిడీపై సరఫరాకు రూపకల్పన

2 లో

- రెండు, మూడు విడుతల్లో పంట నష్టం అందజేసేందుకు వివరాలు అందజేయాలి
- వ్యవసాయం శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేసి ముఖ్యమంత్రి



రిపోర్టర్లు కావలెను

సమాజంపై అవగాహన, బాధ్యత కలిగి నిజాన్ని నిర్భయంగా రాయగలిగి, మంచికోసం పని చేయగలననే నమ్మకం ఉన్న ప్రతి ఒక్క రిపోర్టర్‌కి
'తెలంగాణ ప్రభ డిజిటల్ పత్రిక'
ఆహ్వానం పలుకుతుంది. అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యం.. కొత్త వారికి అవకాశం కల్పిస్తున్నది.

కరీంనగర్, జగిత్యాల పెద్దపల్లి, నిజామాబాద్ జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు, నియోజక వర్గాల వారీగా ఆర్సీలు కావలెను

మెదక్ ఉమ్మడి జిల్లా..
ఆందోల్, గజ్వేల్, జహీరాబాద్, దుబ్బాక, నర్సాపూర్, నారాయణ్‌ఖేడ్, పటాన్‌చెరు, మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట నియోజకవర్గాలకు ఆర్సీలు కావలెను

ఆసక్తి కలిగిన వారు సంప్రదించండి
సెల్: 99854 44342



## మహిళల ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు

### కలెక్టర్ అనురాగ్ జయంతి

- స్వయం సహాయ సంఘాల మహిళలతో నూతన వ్యాపారాలను ప్రారంభించాలి
- ఆన్ లైన్, సోషల్ మీడియాల ద్వారా అనేక వ్యాపారాలు విస్తరించాలి
- ప్రణాళిక బద్ధంగా వ్యాపార యూనిట్ల ఏర్పాటుకు కృషి
- సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్

3 లో




## ప్రజాప్రతినిధులు అధికారులు సమన్వయంతో పని చేయాలి

### ఎంపీపీ వల్లేపల్లి సునీత

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** కోటగిరి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో ఎంపీపీ వల్లేపల్లి సునీత శ్రీనివాసరావు అధ్యక్ష తన మండల సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వ హించారు. ఈ సమావేశం సందర్భంగా వివిధ శా ఖల అధికారులు వారి నివేదికలు చదివి వినిపిం చారు. అంగన్వాడి సూపర్వైజర్ సుమలత మాట్లా డుతూ పోతంగల్ క్లస్టర్ లోని అంగన్వాడీ ఆయమ్మ పోస్టు 8 ఖాళీలు ఉన్నాయన్నారు. ఎన్నికల కోడ్ ముగిసిన అనంతరం ఇంటర్ పూర్తి అయిన వారికి రిజర్వేషన్ల ద్వారా పోస్టులను భర్తీ చేస్తామని తెలి పారు. హెల్త్ సూపర్వైజర్ కృష్ణవేణి మాట్లాడుతూ ఎండలు అధికంగా ఉండడం వలన ప్రజలు అత్య వసర పనులు ఉన్నప్పుడు బయటకు రావాలని తె లిపారు. కోటగిరి ప్రభుత్వ ఆసుపత్రి యందు టీబీ, షుగర్ ఉన్నవారికి పరీక్షలు చేసి ఉచితంగా మందులను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. చివరి సమావేశం సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. సర్పంచుల పదవీకాలం ముగియ డంతో గ్రామాలలో ప్రత్యేక అధికారులను నియ మించడం జరిగిందన్నారు. గ్రామాలలో సర్పంచు లు లేని లోటును అధికారులు పనులను చేపడుతూ సమస్యలను రాకుండా పాలనను చేయడం జరిగిం దని అన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మార్కె ల్లి గంగాధర్ పటేల్ ఎంపీటీసీలు కొట్టం మనోహ ర్, ఫారుక్, పార్వతి, అధికారులు.. ఎంపీడీవో కేఆర్ మనోహర్ రెడ్డి అంగన్వాడి సూపర్వైజర్లు మ ణి సుమలత,హెల్త్ సూపర్వైజర్ జ్యోతి, ఇరిగేషన్ ఏఈ సత్యనారాయణ ఏపీవో గంగారం, విద్యుత్ శాఖ ఏఈ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.




## పిక్కలు తీస్తున్న కుక్కలు

### ఇప్పటివరకు ఎనిమిది మందిపై దాడి

**తెలంగాణ ప్రభ (సిరిసిల్ల) :** మున్సిపల్ పరిధిలోని బి.వై నగర్ 34 వార్డులో కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. గురువారం నర్సింగోజ్ లిమ్స్ అనే అబ్బాయి పై కుక్కలు దాడి చేసి తీవ్రంగా గాయప రిచాయి. గతంలోనూ కుక్కల స్వైర విహారంతో ఎనిమిది మందిపైగా గాయపడ్డరు. ఈ విషయం లో ఎన్నిసార్లు మున్సిపల్ అధికారులకు మొరపె ట్టుకున్న పట్టించుకునే పరిస్థితి లేకుండా పోయిం దని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కుక్కలు తమ కాలనీలో స్వైర విహారం చేస్తునా యని చిన్నారులను కుక్కలు పిక్కలు తీస్తున్న చందంగా మారిందని బయటకు వెళ్లాలంటే భయంతో వనికి పోతున్న పరిస్థితి ఉందని కొందరు కాలనీవాసులు **'తెలంగాణ ప్రభ'** దృష్టికి తీసుకువచ్చారు. కనీసం ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు స్పందించాలని కోరుతున్నారు.

# తెలంగాణ రైతులకు శుభవార్త

- రేవంత్ సర్కార్ కీలక నిర్ణయాలు
- రుణమాఫీ పథకం విధివిధానాలపై అధికారులతో చర్చ
- పంటల బీమా విధివిధానాలపై దిశా నిర్దేశం
- విత్తనాలను సబ్సిడీపై సరఫరాకు రూపకల్పన
- రెండు, మూడు విడుతల్లో పంట నష్టం అందజేసేందుకు వివరాలు అందజేయాలి
- వ్యవసాయం శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేసి ముఖ్యమంత్రి



**తెలంగాణ ప్రభ, (హైదరాబాద్) :** రుణమాఫీ పథకం విధివిధానాలపై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధి కారులతో చర్చించారు. ఖరీఫ్ 2024 నుండి అమలు అయ్యే పంటల భీమా విధివిధానాలపై దిశా నిర్దేశం చేశారు. టెండర్లలో పేర్కొనే నిబంధనలు, ముందుకు వచ్చే కంపెనీలకు ఉన్న అర్హతలు.. మున్నగునవన్నీ ఒకటికి రెండు సార్లు పరిశీలించుకొని, రైతులు పంట నష్టపోయిన సందర్భములో ఈ భీమా పథకం వారిని ఆదుకొనే విధంగా ఉండాలని మంత్రి తెలిపారు. పథక అమలుకు ఆదర్శ రైతులు, రైతు సంఘాల ప్రతి నిధులతో ఉమ్మడి జిల్లా ప్రాతిపదికన సమావేశాలు నిర్వ హించి వారి అభిప్రాయాలను కూడా పరిగణలో నికి తీసుకోవాల్సిందిగా సూచించారు.
మరోవైపు.. పచ్చిరొట్ట విత్తనాలను సబ్సిడీపై సరఫ రాకు విధివిధానాల రూపకల్పన చేశారు. వెంటనే సరఫరా ప్రారంభించి, సరఫరాలో ఎక్కడా లోటుపాట్లు లేకుం డా చూడగలరని టీఎస్ సీడ్స్ అధి కారులకు దిశానిర్దేశం చేశారు. మొదటి విడత పంటనష్ట పరిహారం రూ.15 కోట్లు పంపిణీ పూర్తయి నందున, రెండోవిడత (ఏప్రిల్ మాసములో) మూడో విడత (మే మాసములో) జరిగిన పంట నష్ట వివరాల సమర్పణకు ఆదేశాలు ఇ చ్చారు. ఇదిలా ఉంటే.. మట్టి నమూనా పరీక్షా కేంద్రా ల సామార్థ్యం అనుస రించి, వెంటనే రైతుల విజ్ఞప్తి మేరకు అవసరమున్న రైతుల పొలాల మట్టి నమూ నాలు సేకరించి ఫలితాలు వచ్చే నెలాఖరులోగా అందచేసేటందుకు ప్రణాళిక చేసుకోవల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు.
వరి కొయ్యలు కాల్చకుండా యుద్ధప్రాతిపది కన రైతులకు అవగాహన కల్పించడం, అప్పటికీ వినకపోతే సంబంధిత అధి కారులతో సమన్వయం చేసుకుంటూ, వరికొయ్యలు తగ లపెడితే జరిమానాలు విధించా ల్సిందిగా మంత్రి ఆదేశాలు ఇచ్చారు. మార్క్ ఫెడ్ ద్వారా మొక్కజొన్న, జొన్న, పొద్దుతిరు గుడు కొనుగో ళ్ళను వేగ వంతం చేసి ఈ నెలాఖరులోగా పూర్తి చేసేవిధంగా ఆదేశాలు ఇచ్చారు. మరోవైపు.. ఉద్యానశాఖ ఆధ్వ ర్యంలో ప్రభుత్వ కేటాయించిన భూములలో ఆధునిక సాంకేతి కతతో పండ్లతోటల పెంపు మరియు నిర్వహణ బాధ్యతలు తీసుకొనే విధంగా ఆదేశాలు జారీ చేశారు.
ఆయిల్ ఫాం కంపెనీల పనితీరు ఆధారంగా చర్యలు తీసుకోవాలని కోరారు. మరోవైపు.. మల్బరీ సాగుకు అనుకూల ప్రాంతాలను ఎంపిక చేసి పట్టు పరిశ్రమ అభివృద్ధికి చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు. వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాలలో మ్యాచింగ్ గ్రాంటు బకాయి నిధుల విడుదలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాల్సిందిగా ఆదేశాలు ఇచ్చారు.
అన్ని రకాల సహకార సంఘాలలో సభ్యుల గుర్తింపు మరియు పదవీకాలం ముగిసిన సంఘాల ఎన్నికల నిర్వహణకు సత్వరమే చర్యలు తీసుకోవాలని కోరారు.



# భూ సేకరణ పనులు వేగంగా పూర్తి చేయాలి

### కలెక్టర్ అనురాగ్ జయంతి

### వివిధ శాఖల ఉన్నతాధికారులతో సమీక్ష

**తెలంగాణ ప్రభ, (సిరిసిల్ల) :** కొత్తపల్లి – మనోహరా బాద్ రైల్వే లైన్ నిర్మాణానికి భూ సేకరణ పనులు వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ అనురాగ్ జయంతి ఆదేశించారు. భూ సేకరణ పనులు, ఇతర అంశాలపై వివిధ శాఖల ఉన్నతాధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని తన ఛాంబర్ లో కలెక్టర్ అనురాగ్ జయంతి గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. కొత్తపల్లి – మనోహరాబాద్ రైల్వే లైన్ నిర్మాణానికి జిల్లాలోని వేములవాడ నియోజకవర్గం పరిధిలోని వేములవాడ, అనుపురం, కొడుముంజ, నాంపల్లిలో ఇంకా భూ సేకరణ చేయాల్సి ఉందని వివరించారు. ఆయా శాఖల అధికారులు సమన్వ యంతో పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, డీఎఫ్ఓ బాలామణి, రైల్వే శాఖ సీఈ, సిరిసిల్ల ఆర్డీవో రమేష్, ఏడీ సర్వే శ్రీనివాస్, ఆర్ అండ్ బీ, ఉద్యాన వన ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



**జూబ్లీహిల్స్ దసపల్లా హోటల్ లో జరిగిన టీపీసీసీ సోషల్ మీడియా కోఆ ర్డినేటర్స్ ఆత్మీయ సమావేశం లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కుత్బుల్లాపూర్ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బత్తిన రాంకుమార్ గౌడ్**

- తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్)

# మహిళల ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు

## కలెక్టర్ అనురాగ్ జయంతి

- స్వయం సహాయ సంఘాల మహిళలతో నూతన వ్యాపారాలను ప్రారంభించాలి
- ఆన్ లైన్, సోషల్ మీడియాల ద్వారా అనేక వ్యాపారాలు విస్తరించాలి
- నూతన ఆలోచనలతో ప్రణాళిక బద్ధంగా వ్యాపార యూనిట్ల ఏర్పాటుకు కృషి
- సహాయ మహిళా ఆర్థిక అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై
- సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్



**తెలంగాణ ప్రభ, (సిరిసిల్ల) :** స్వయం ఉపాధి ద్వారా మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందుటకు అధికారులు సంపూర్ణ తోడ్పాటు అందించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. గురువారం తన ఛాంబర్ లో స్వయం సహాయ సంఘాల మహిళల ఆర్థిక అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ నూతన ఆలోచనలతో మహిళలు వివిధ రకాల వ్యాపారాలను ప్రారంభించి ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం తరపున సంపూర్ణ సహకారం అందజేయాలని, నూతన వ్యాపారాలు ప్రారంభించేలా మహిళలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. స్వయం సహాయ సంఘాలకు బ్యాంకుల ద్వారా అందించే రుణాలు సద్వినియోగం చేసుకోవాలని, వాటితో వ్యాపారాలు ప్రారంభించి ఆర్థికంగా ప్రగతి సాధించే దిశగా మహిళలకు శిక్షణ అందించాలని కలెక్టర్ పేర్కొన్నారు.జిల్లా వ్యాప్తంగా ఉన్న మహిళా సంఘాలలో ప్రస్తుతం మహిళల స్థితగతులపై ముందస్తుగా సర్వే నిర్వహించాలని కలెక్టర్ సూచించారు.

మహిళలు ప్రస్తుతం చేస్తున్న పని, వారికి ఉన్న నైపుణ్యాలు, వారి ఆసక్తి ప్రకారం వివిధ రంగాల కింద మహిళలను విభజించి వారికి అవసరమైన శిక్షణ కార్యక్రమాలు అందజేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వాలు అందించే పథకాలను వినియోగించుకుని బ్యాంకర్లతో సమన్వయం చేసుకుంటూ నూతన వ్యాపార యూనిట్లు మహిళలు ప్రారంభించే విధంగా చూడాలని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం ఆన్ లైన్, సోషల్ మీడియా ద్వారా అనేక వ్యాపారాలు విస్తరించే అవకాశం, వివిధ రకాల సర్వీసులు అందించే అవకాశం ఉన్నందున వీటిని సైతం మహిళలు వినియోగించుకునేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి మహిళా సంఘానికి అందించే బ్యాంకు రుణాలు, ప్రభుత్వాలు ఔత్సాహిక వేత్తలకు అందించే సబ్సిడీల గురించి వివరించి వాటిని మహిళలు సద్వినియోగం చేసుకునేలా చూడాలని తెలిపారు. అనంతరం ప్రస్తుతం మార్కెట్లో మంచి డిమాండ్ ఉన్న వ్యాపార అవకాశాలు ఉపాధి మార్గాల సంబంధిత అధికారులకు నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ఆహార పరిశ్రమ , పచ్చల్లు , అగర్బత్తులు, సబ్బుల తయారీ సింగిల్ యూసేజ్ ప్లాస్టిక్ ప్రత్యామ్నాయ బట్ట సంచుల తయారీ, మార్కెట్లో డిమాండ్ ఆధారిత వస్తువులు ఆన్లైన్ విధానం ద్వారా వివిధ రకాల సేవలు సమయం చేయడం మొదలగు వివిధ వ్యాపార అంశాలు ఉపాధి అవకాశాల గురించి అధికారులు వివరించారు.

స్వయం సహాయక సంఘాలకు ప్రభుత్వం అందించే సబ్సిడీ, బ్యాంకు రుణాలను వినియోగిస్తూ ఆర్థికంగా ఎదిగేందుకు బ్యాంకు రుణాలను వినియోగిస్తూ ఆర్థికంగా ఎదగాలని ఆ దిశగా మహిళలను తయారు చేసేందుకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు )పి. గౌతమి, రాష్ట్ర మెప్మా కో ఆర్డినేటర్లు పద్మ, ప్రమోద్ కుమార్, శరత్ , మున్సిపల్ కమిషనర్లు లావణ్య, అవినాష్, లీడ్ బ్యాంకు మేనేజర్ మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# డెంగ్యూ నివారణకు చర్యలు తీసుకోవాలి

## డీఎంహెచ్ఓ సుమన్ మోహన్‌రావు



**తెలంగాణ ప్రభ (సిరిసిల్ల) :** జిల్లాలో జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా డీఎంహెచ్ఓ డాక్టర్ సుమన్ మోహన్‌రావు ఆధ్వర్యంలో పీఎస్ నగర్ లోని యూపీహెచ్‌సీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ మాట్లాడారు. సమాజంతో భాగస్వామ్యమై డెంగ్యూను నివారించాలని పిలుపునిచ్చారు. డెంగ్యూ జ్వరం రాకుండా రాకుండా ఈ జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. దోమలు పుట్టకుండా, కుట్టకుండా చూసుకోవాలని చెప్పారు. దోమల నివారణ కోసం తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతను పాటించాలని సూచించారు. డెంగ్యూ వ్యాధి లక్షణాలుండే వైద్యులను సంప్రదించాలని చెప్పారు. ఈ డెంగ్యూ వ్యాధి వ్యాప్తి చెందకుండా ప్రజలు కూడా బాధ్యత వహించాలన్నారు. ప్రతి ఒక్కరు తమ తమ ఇంటి చుట్టు ప్రక్కల ప్రాంతాలలో నీరు ఉండకుండా చూసుకోవాలని చెప్పారు. వారినికి ఒకసారి నీటి నిలువలు తీసివేసి, ఆరపెట్టి మరల నీటిని నింపుకోవాలన్నారు. నిల్వ ఉన్న మంచి నీటిలో దోమలు తొందరగా వృద్ధి చెందుతాయని హెచ్చరించారు. మురికి కాలువలో ఎప్పుడు నీరు పారేటట్లు చూసుకోవాలన్నారు. ఒక వేళ నీరు నిల్వ ఉన్నట్లయితే కిరసనాయిల్ గాని కాలిన ఆయిల్ గాని చల్లాలని సూచించారు. కూలర్లు, పాతటైర్లు, డబ్బాలు, కొబ్బరి చిప్పలు, ప్లాస్టిక్ కప్పులు, పనికిరాని పాత్రలు ఇంటి పరిసరాలలో ఉంటే, వాటిని నాశనం చేయాలన్నారు. నీరు ఉన్న ప్రాంతంలో ఆయిల్ బాల్స్ వేయాలన్నారు. ప్రతి మంగళ, శుక్రవారం డ్రైడే గా, పొడి దినముగా పాటించి నీటి నిల్వలు అన్ని శుభ్రపరిచి, ఆరబెట్టి తిరిగి నింపుకోవాలి దోమలు పుట్టకుండా, కుట్టకుండా చూసుకుందాం– డెంగ్యూని నివారిద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డా. రజిత, నయీమ్ జాన్, లక్ష్మి ప్రసన్న, డీపీఓ ఉమాదేవి, లింగం, బాలయ్య, మోహన్, భూమయ్య, వాణి, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సునీతారెడ్డి ఆధ్వర్యంలో ధర్నా

**తెలంగాణ ప్రభ, (నర్సాపూర్) :** నర్సాపూర్ చౌరస్తాలో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ సన్న రకంతో పాటు దొడ్డు ధాన్యానికి రూ.500 బోనస్ ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. అకాల వర్షాలతో తడిసి ముద్దైన ధాన్యాన్ని కొనుగోలు చేసి అన్నదాతను అన్ని విధా లుగా ఆదుకోవాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపోని హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రె స్ పార్టీ ప్రభుత్వం ఏ ఒక్క అమలు చేయకపోవడం చాలా బాధాకరమన్నారు రైతులకు బోనస్ ఇవ్వని ఎడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని ఆమె హెచ్చరించారు. కార్యక్రమంలో మా జీ గ్రంథాలయ చైర్మన్ చంద్రగౌడ్ బీఆర్ఎస్ నా యకులు గోపి నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్ ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు, ప్రజలు రైతులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుతో రైతుమృతి

**తెలంగాణ ప్రభ, (తంగళ్ళపల్లి) :** పిడుగుపాటుతో రైతు మృతి చెందిన సంఘటన గురువారం తంగళ్ళపల్లి మండలం ఇందిరానగర్ గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం తంగళ్ళపల్లి మండలం ఇందిరానగర్ గ్రామంలోని, భరత్ నగర్ కు చెందిన రుద్రారపు చంద్రయ్య (42) అనే రైతు పొలం వద్ద పొలం పనులు చేస్తుండగా ఒక్కసారిగా ఉరుములు ,మెరుపులతో ,కూడిన వర్షం పడడంతో అక్కడే పొలంలో పనులు చేస్తున్న రైతు చంద్రయ్య పై పిడుగు పడటంతో అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. వెంటనే స్థానికులు మృతదేహాన్ని అతని ఇంటి వద్దకు తీసుకువచ్చారు. మృతుడికి భార్య కళావతి, ముగ్గురు కుమార్తెలు, ఒక కొడుకు ఉన్నాడు. చంద్రయ్య మృతితో భరత్ నగర్ లో విషాద ఛాయలు నెలకొన్నాయి. ప్రభుత్వం మృతుని కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

## డెంగ్యూపై అవగాహన ర్యాలీ

**తెలంగాణ ప్రభ (కోటగిరి) :** కోటగిరి ఉమ్మడి మండలంలోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆదేశాల మేరకు హెల్త్ సూపర్ వైజర్ జ్యోతి ఆధ్వర్యంలో జాతీయ డెంగ్యూ దినోత్సవ ర్యాలీ నిర్వహించారు. అనంత రం డెంగ్యూ వ్యాధి పై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. సూపర్ వైజర్ జ్యోతి మాట్లాడుతూ... ప్రతి శుక్రవారం డ్రై డేను నిర్వహించాలన్నారు. ఈ ర్యాలీలో పాల్గొన్నవారు ఏఎన్ఎంలు సుజాత రాజమణి మంజుల రోజా సుహాసిని, ఆశా కార్యకర్తలు స్వప్న సుజాత మమత అనురాధ సునీత సమత తదితరులు పాల్గొన్నారు.

## క్లాత్‌స్టోర్ ప్రారంభించిన కూన

**తెలంగాణ ప్రభ (కుత్బుల్లాపూర్) :** గాజులరామారం బాలాజీ లే ఔట్ లో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ అక్షయ సెలెక్షన్స్ క్లాత్ స్టోర్ ప్రారంభోత్సవానికి మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అందుబాటు ధరల్లో నాణ్యమైన దుస్తులను ప్రజలకు అందించి, వ్యాపారంలో ముందుకు సాగాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ యువ నాయకులు చిలుక శ్రీనివాస్, నిర్వాహకులు సుజాత, శివ తదితరులు పాల్గొన్నారు.